విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామికి సాష్టాంగ నమస్కారం చేస్తున్న సీఎం కేసీఆర్, శోభ దంపతులు, అమ్మవారి పూజలో స్వరూపానందేంద్ర స్వామి, సీఎం కేసీఆర్ దంపతులు

కేసీఆర్ రాజశ్యామల యాగం

- తెలుగు రాష్ట్రాల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తూ ఎర్రవెల్లిలో ప్రారంభం
- మూడు రోజులపాటు రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం
- కేసీఆర్ దంపతులతో యాగసంకల్పం చేయించిన స్వరూపానందేంద్ర

హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రత్యేక యాగాన్ని తలపెట్టారు. విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్రస్వామి, స్వాత్మానందేంద్రస్వామి ఆధ్వర్యంలో బుధవారం యాగానికి అంకురార్పణ జరిగింది. ఎర్రవల్లిలోని సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మూడురోజులపాటు యాగం కొనసాగనున్నది. రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగంగా దీనికి నామకరణం చేశారు. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన 170 మంది పండితుల ఆధ్వర్యంలో ఈ యాగం నిర్వహిస్తున్నారు. ఉదయం గోపూజ అనంతరం కేసీఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనతో యాగానికి అంకురార్పణ జరిగింది. కేసీఆర్ దంపతులు పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామికి సాష్టాంగ నమస్కారం చేసి యాగంలో ఆసీనులయ్యారు. గురు ఆజ్ఞ తీసుకుని యాగాన్ని ప్రారంభించారు. కేసీఆర్ దంపతులతో స్వరూపానందేంద్రస్వామి యాగ సంకల్పం చెప్పించారు. విశాఖ శ్రీశారదా పీఠ అధిష్ఠాన దైవం రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ.. అష్ట రాజార్చన, కర్కరీయ స్థాపన నిర్వహించారు. యాగంలో పాల్గొనే పండితులు, రుత్విక్కులకు కేసీఆర్ దంపతులు దీక్షా వస్త్రాలను అందజేశారు. అఖండ స్థాపన అనంతరం అగ్నిమథనం చేసి యాగశాలలో అగ్నిని ప్రతిష్ఠించారు. యాగంలో ఎంపీలు సంతోష్‌కుమార్, నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేణుగోపాలాచారి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్‌శర్మ పాల్గొన్నారు.

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసమే కేసీఆర్ యాగం: స్వరూపానందేంద్ర

రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రాజశ్యామల యాగం చేపట్టారని, రాజులతోపాటు సామాన్యులను అనుగ్రహించే అమ్మవారు రాజశ్యామల అని స్వరూపానందేంద్రస్వామి తెలిపారు. రుద్ర, చండీ, వనదుర్గ హోమాలు అన్నిచోట్లా జరుగుతాయని, రాజశ్యామల యాగం విశిష్టమైనదని యాగం ప్రాధాన్యం వివరించారు. రాజులతోపాటు సామాన్యులను అనుగ్రహించే రాజశ్యామల యాగం కఠినమైన బీజాక్షరాలతో కూడినదని చెప్పారు. మహాశక్తివంతమైన రాజశ్యామల యాగ ఫలితం సీఎం కేసీఆర్ కుటుంబానికే కాదని, యావత్ రాష్ట్రానికీ ఉంటుందన్నారు. తెలంగాణ సస్యశ్యామలమైందన్నా, హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధిచెంది వెలుగొందుతున్నదన్నా అది గతంలో సీఎం కేసీఆర్ చేసిన రాజశ్యామల యాగం ఫలితమేనని తెలిపారు. మహాభారతం చదివిన జ్ఞాని కేసీఆర్ అని అభివర్ణించారు. ముఖ్యమంత్రులు ఎందరో తనకు తెలిసినా హైందవతత్వం పరిపూర్ణంగా తెలిసిన నేత కేసీఆర్ మాత్రమేనని కొనియాడారు. బ్రాహ్మణుల సంక్షేమాన్ని కోరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి రాజశ్యామలాదేవి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.

శత చండీయాగం నిర్వహించిన సీఎం కేసీఆర్

లోక కల్యాణార్థం సీఎం కేసీఆర్ దంపతులు బుధవారం తమ వ్యవసాయక్షేత్రంలో శత చండీ యాగం నిర్వహించారు. శత చండీ యాగంలో భాగంగా.. గురు, దేవతా ప్రార్థన, మహా సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్విగ్వరణము, యాగశాల సంస్కారం, గోపూజ, సహస్ర మోదక గణపతి హోమం, ఆదిత్యాది నవగ్రహ హోమం, నవాక్షరీ మూల మంత్ర జప అనుష్ఠానం, రాహు బృహస్పతి సంధి శాంతి, త్రైలోక్య మోహన గౌరీ హోమం, అఘోరాస్త్ర హోమ కార్యాలు, చండీ సప్తశతి పారాయణం, చతుర్వేద పారాయణం, మహా మంగళ హారతి, మంత్రపుష్పం, అష్టావధాన-సేవ తదితర కార్యక్రమాలను సీఎం కేసీఆర్ దంపతుల చేతులమీదుగా వేద పండితులు నిర్వహించారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

BHARAT SANCHAR NIGAM LIMITED
(A GOVT OF INDIA ENTERPRISE)
O/oPGM, HTD, BSNL Bhavan, Adarshnagar, Hyderabad-63
సరికొత్త వ్యాపార అవకాశం
భారత్ సంచార్ నిగం లిమిటెడ్ వారి చే హైదరాబాద్ ప్రాంతం లో వ్యాపార భాగ స్వాములకు ఆహ్వానం
1) అకర్షణీయమైన ఆదాయ పంపకం పద్ధతిపై (TIPS)- అప్షనల్ ఫైబర్ పై 'ఫైబర్ టు హోమ్స్ ఎక్స్టెన్షన్ ఇన్ఫ్రా లేషన్' మరియు హై స్పీడ్ బ్రాండ్ బ్రాండ్ సేవల ఏర్పాటు (FTTH).
Mail ID:htdftth@gmail.com, Phone.no: 040-23234343,
Officer to contact: Sri.K Kumar, SDE(FMS), Mobile: 8500174988
2) పరిమిత కాలానికి, ఆకర్షణీయమైన కమిషన్ పై - జి.ఎస్.ఎమ్.ఎల్ మొబైల్ సిమ్ అమ్మకాలు/ సేవల కోసం సేల్స్ రిప్రజెంటేటివ్ (SR)/ డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్ (DSA)-
Mail Id:htdsalesbsnl@gmail.com,Phone:040-23227847,
Officer to contact: Sri.D.RamaKrishna, SDE(Sales) CM, Mobile: 9490747847
ఆసక్తి గల వ్యాపారస్తులు సంప్రదించ గలరు Room No: 102 (For FTTH) O/o Principal General Manager, BSNL, Adarsh Nagar, Hyderabad-500063.
CIN: U74899DL2000GOI107739

SREENIDHI EDUCATIONAL GROUP | SREENIDHI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY | SNIST AUTONOMOUS
(An Autonomous and NAAC - A+ Grade Institution)
Yamnampet (V), Ghatkesar (M), Medchal (Dist.), Telangana - 501 301
Website: www.sreenidhi.edu.in
Notification for MBA (Regular & Self-Finance) Spot Admission 2023-2024
Applications are invited for admission into MBA courses on or before November 3, 2023 (Thursday) at the college. Please bring all original certificates along with the tuition fee for the MBA, which is Rs. 1,00,000 per year, and a special fee.
Date: 01.11.2023
Sd/-
Secretary / Correspondent

HONDA | HONDA | Om Sri Sai Honda
Inaugurating Today
Plot No. 2, Sri Sri Nagar Colony, Kammaguda, Turkayamjal, Abdullapurmet, Hyderabad, Rangareddy,Telangana - 501510
Ph.: 9121324848, 9396264848 | omsrisaihonda@gmail.com

Honda Motorcycle & Scooter India Pvt. Ltd., Registered Office: Plot No. 1, Sector - 03, IMT Manesar, Distt. Gurugram, (Haryana) - 122050, India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com